## బాలాపూర్ గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై రాచకొండ కమిషనర్ పరిశీలన


ఏర్పాటవుతున్న బాలాపూర్ గణేష్ మండపాన్ని పరిశీలిస్తున్న రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, లడ్డూ వేలం పాటల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ విదేశాల్లో ప్రసిద్ధి చెందిన బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను బుధవారం రాచకొండ పోలీస్ కమీషనర్ సుధీర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మహేశ్వరం డివిజన్ డిసిపి సునీతారెడ్డి, పలువురు పోలీసు అధికారులతో కలిసి బాలాపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బాలాపూర్ పాత ఎమ్మార్వో కార్యాలయం ముందు ఉన్న ప్రాంగణంలో నిర్మాణం జరుగుతున్న మండపాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను, సిసి ఫుటేజీల గదిని సందర్శించి వాటి పని తీరును పరిశీలించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవా సందర్భంగా కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తులకు, గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా గణేష్ మండపానికి వచ్చే ప్రధాన రహదారుల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి చేసిన సూచనల ప్రకారం అన్ని చర్యలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, స్థానిక బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ భూపతి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ వార్త


## ఫ్లైఓవర్ నిర్మాణానికి భూ సేకరణ వేగవంతం చేయాలి

**-పాతబస్తీ చార్మినార్ జోన్‌లో రోడ్లు విస్తరణ,ఫ్లైఓవర్ నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించిన జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి**


జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట చార్మినార్ జోన్‌లోపర్యటించినప్పటి చిత్రం

**చార్మినార్,సెప్టెంబరు 4 ప్రభాతవార్త :**
హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ కారిడార్లలో రద్దీని తగ్గించడం,రహదారి భద్రతను మెరుగు పర్చటానికి రోడ్లు విస్తరణ,ఫ్లైఓవర్ నిర్మాణాలపై జిహెచ్‌ఎంసి దృష్టి సారించిందని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట పేర్కొన్నారు. ఇందులో భాగంగా చార్మినార్ జోన్‌లో పట్టణ మౌళిక సదుపాయాలను, ప్రాజెక్టులను బుధవారం ఆమె తనిఖీ చేశారు.చార్మినార్ జోన్‌లోని పలు ప్రాంతాలలో ప్రతి పాదిత రోడ్డు విస్తరణ-అభివృద్ధి,ఫ్లై ఓవర్ నిర్మాణాలకు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్ర పాలి సమీక్షించారు. రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ఎలివేటెడ్ రోడ్డు ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు,ఫ్లైఓవర్ ప్రతిపాదనలను ఆమె పరిశీలించారు.అనంతరం ఆమె ఆరాంఘర్ నుంచి జూపార్కు వరకు కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనులను కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ ఆక్రమణలు తొలగించి ప్రాజెక్టును పూర్తి చేయాలని.ఫ్లైఓవర్ నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ త్వరగతిని పూర్తి చేయాలని,టౌన్ ప్లానింగ్,ప్రాజెక్టు ఇంజనీర్లను ఆదేశించారు.ప్రతిపాదిత ప్రాజెక్టుల కోసం వివరణాత్మక ప్రణాళికలు,వ్యవ అంచనాలు తయారీని వేగవంతం చేయాలని ఆమె ప్రాజెక్టు అధికారులను సూచించారు.పట్టణ మౌలిక సదపాయాలను పెంపొందించటంలో జిహెచ్‌ఎంసి నిబద్ధతతో పని చేస్తుందని,ప్రాజెక్టులు నిర్ణీత సమయంలోపు పూర్తి అయ్యేలా అన్ని చర్యలు తీసుకుంటుందని ఆమె తెలియజేశారు.దీంతో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్,అర్బన్ మొబిలిటిలో గణనీయమైన మార్పు వస్తుందని ఆమె తెలిపారు.

### రోడ్లు విస్తరణ ప్రతిపాదనలు

బెంగుళూరు నేషనల్ హైవే నుంచి శాస్త్రి పురం జంక్షన్ వరకు 100 అడుగుల రహదారి విస్తరణ అభివృద్ధి చేయటం.శాస్త్రిపురం జంక్షన్ నుంచి ఇంజన్‌బౌలి వరకు 100 అడుగుల వెడల్పుతో పాటు విస్తరణ,అభివృద్ధి చేయటం,అజీజ్ హోటల్ నుంచి చర్చి గేట్ వరకు 80 అడుగుల వెడల్పు రోడ్డు విస్తరణ, అభివృద్ధి,చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు నుంచి చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్ మీదుగా బార్కాస్ రోడ్డు వరకు 60 అడుగుల రహదారి వెడల్పు అభివృద్ధి,లక్కీ స్టార్ హోటల్ నుంచి పూల్‌బాగ్ మీదుగా హాఫీజ్‌బాబానగర్ వరకు 60 అడుగుల వెడల్పు గల రహదారిని విస్తరించటం,అభివృద్ధి చేయటం,బండ్లగూడ నుంచి ఎర్రకుంట వరకు రోడ్డు విస్తరణ ఫ్లైఓవర్ ప్రతిపాదనలు .....హాఫీజ్ బాబా నగర్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం,బండ్లగూడ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్,ఓవైసీ జంక్షన్ వద్ద ఎడమ వైపు డౌన్ ర్యాంపు నిర్మాణం.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సిఈ దేవానందన,ఎస్ఈ దత్తుపంత్,చార్మినార్ జోన్ సిటీ ప్లానర్ మాజిద్,టెక్నికల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.






# పటేల్ చెరువు కబ్జాకు.. పంచవర్ష ప్రణాళిక..!


15ఏళ్ల క్రితం పటేల్‌చెరువునీటి లోనే మట్టి నింపిన ఉదంతం (ఫైల్‌ఫోటో)

**గొలుసుకట్టు చెరువుల గోస-4**

- ✦ క్రమక్రమంగా కాజేసి భారీ భవంతులు
- ✦ అవినీతిలో పోటీపడ్డ మూడుశాఖల అధికారులు
- ✦ ఉండాల్సింది 49 ఎకరాలు.. ఉన్నది 32 ఎకరాలు
- ✦ అధికారులు నిద్ర నటించినా కాపుకాసిన మూడో నేత్రం
- ✦ హైడ్రా కన్నుపడితేనే అక్రమాలకు అంతం

**సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త**

**తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా ఆ చెరువును కబ్జాదారులకు కట్టబెట్టేందుకు రెవెన్యూ, ఇరిగేషన్, జిహెచ్‌ఎంసి విభాగాలు పోటీపడ్డాయి.. చెరువు నీటిలోనే మట్టి నింపితే రెవెన్యూశాఖ కేసులతో సరిపెట్టింది.. మట్టి నింపిన మూడేళ్ల అనంతరం చెరువు ఆనవాళ్లు పూర్తిగా మాయమైన అదునుచూసి ఇరిగేషన్ శాఖ ఎఫ్‌టిఎల్‌ను నిర్ధారించి కబ్జాకు వెన్నుదన్నుగా నిలించింది.. ఆతర్వాత ఏడాదికి రంగంలోకి దిగిన జిహెచ్‌ఎంసి కబ్జాను పదిలంచేస్తూ శాశ్వతంగా ఇనుపకంచె వేసింది.. ఇంకేముంటుంది చెరువును మింగేందుకు తాను వేసుకున్న దీర్ఘకాలిక పథకం ఫలించడంతో సదరు ఆక్రమణదారుడు అనుమతులు తీసుకొని మరీ దాదాపు రెండెకరాల చెరువు స్థలంలో భారీ భవనాలు నిర్మించుకొని అమ్మకానికిపెట్టాడు.. ఈవ్యవహారం కూడా జరిగింది ఎక్కడో కాదు నిత్యం లక్షలాది వాహనాలు రాకపోకలు సాగించే హైదరాబాద్ ముంబాయి జాతీయ రహదారిని ఆనుకొని.. గత దశాబ్దంనర కాలంగా మియాపూర్ పటేల్‌చెరువు ఫలహారమైన వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**

శేరిలింగంపల్లి మండలం మియాపూర్ సర్వేనెంబరు 70లోని 38.20 ఎకరాలతోపాటు మరో ఐదు సర్వేనెంబర్లతో కలుపుకొని మొత్తం 49 ఎకరాల్లో పటేల్ చెరువు విస్తరించి ఉంది. జాతీయ రహదారి పక్కనేవున్న ఈచెరువు తూర్పువైపు చాలాకాలం క్రితమే ఒక పేదల బస్తీ పుట్టుకురాగా మిగతా మూడు వైపులా ఆక్రమణ దారులు చెరువును కబలించేందుకు అలుపెరగని పోరాటం చేస్తు న్నారు. జాతీయరహదారిని ఆనుకొని ఒక కమర్శియల్ భవనం రాగా ఐదేళ్ల క్రితం జిహెచ్‌ఎంసి అధికారులు తొలగించినా ఈప్రాం తంలో చెరువును పునరుద్ధరించలేకపోయారు. ఉత్తరం వైపు కూడా బఫర్‌జోన్‌లో భవనాలు వెలిశాయి. ముఖ్యంగా పడమట వైపు జతీయ రహదారిపక్కనే ఓ బడా బిల్డరు కొంత తనపట్టా భూమిని అడ్డుపెట్టుకొని క్రమక్రమంగా చెరువును కబలించాడు. దీంతో చెరువు 17ఎకరాల మేరా కుచించుకుపోయింది. 49 ఎకరా ల చెరువు ప్రస్తుతం 34 ఎకరాలే ఉందంటూ తొమ్మిదేళ్ల క్రితం హెచ్‌ఎండిఎ అధికారులే నిర్ధారించారు. డిజిటల్ మెజర్‌మెంట్‌లో మాత్రం ప్రస్తుతం చెరువు మరో రెండెకరాలు తక్కువే చూపిస్తోంది.

### కబ్జా కథ క్రమమిలా..

ఈ కబ్జాకథ పదిహేనేళ్ల క్రితం మొదలైంది. ఆక్రమణదారుడు చెరువును ఆనుకొని తనకున్న కొంత ప్రైవేటు స్థలాన్ని ఆసరాగా చేసుకొని ఏకంగా చెరువునే కబళించేందుకు పథకం వేశాడు. ఇందులో భాగంగా పదిహేనేళ్ల క్రితం పటేల్‌చెరువు పడమటివైపు జాతీయరహదారి పక్కనున్న ఓ బార్ వెనక ఎవరికీ కనిపించకుం డా రాత్రివేళ పెద్ద ఎత్తున చెరువులో మట్టిని నింపాడు. ఈవి షయం తెలుసుకొని వార్త ప్రతినిధి చెరువు నీటిలోనే మట్టిని నింపిన ఉదంతాన్ని వెలుగులోకి తేగా అప్పట్లో సంచలనమైంది. వెంటనే రంగంలోకి దిగిన అప్పటి తహసిల్దార్ దామోదర్‌రెడ్డి బాధ్యులైన వారిపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసులు నమోదు చేయించడంతోపాటు మట్టిని ఎత్తించే పనిని మొదలు పెట్టాడు. ఖర్చుకూడా బాధ్యునితోనే పెట్టిస్తానని ప్రకటించినా, ఆపని ముందుకు సాగక చెరువులో మట్టి అలాగే ఉండిపోయింది. మూడేళ్లు గడిచిన అనంతరం రంగంలోకి దిగిన ఇరిగేషన్ అధి కారులు పోతమట్టిపైనే దిమ్మెలు పాతి హద్దులు ఏర్పాటు చేశారు. ఆతర్వాత సదరు హద్దులను సైతం కబ్జాదారుడు చెరిపేయగా ఏడాది తర్వాత ఫెన్సింగ్ పేరిట రంగంలోకి దిగిన జిహెచ్‌ఎంసి ఎలాంటి సర్వే లేకుండా ఎక్కడికైతే నీరు నిలిచిందో అక్కడికి ఫెన్సింగ్ ఏర్పాటుచేసి చేతులు దులుపుకుంది. తాను కబ్జాచేసిన స్థలం సక్రమమైనదేనని జిహెచ్‌ఎంసి నిర్ధారించడంతో దర్జాగా అనుమతులు పొంది భవన నిర్మాణాలు ప్రారంభించాడు. ఈవిషయాన్ని సవివరంగా ప్రభాతవార్త మరోమారు వెలుగులోకి తేవడంతో రంగారెడ్డి జిల్లా ల్యాండ్ ప్రెటెక్షన్‌సెల్ అప్పటి అధికారి ప్రభాకర్‌రెడ్డి నిర్మాణంలోవున్న భవనాలను కూల్చివేశాడు. అయితే తన కు జిహెచ్‌ఎంసి అనుమతులిచ్చిందంటూ కోర్టుకు వెళ్లి స్టేతెచ్చు కున్న బిల్డర్ చాలాకాలంపాటు నిర్మాణం చేయకుండా ఆపాడు. గత ఐదేళ్లుగా అప్పుడప్పుడూ నిర్మాణం పూర్తిచేస్తూ అమాయ కులకు అంటగడుతున్నాడు. ఈవిషయమై హైడ్రా అధికారులు స్పందించి పటేల్ చెరువుకు సమగ్ర సర్వే చేయడం ద్వారా బడా బాబుల అక్రమాలను అరికడితే సహజమైన బండరాళ్లతో ఎంతో అందంగా ఉండే ఈచెరువు స్థానిక ప్రజలకు మంచి పర్యాటక కేంద్రమవుతుంది.


2011లో మట్టి నింపిన అనంతరం కూడా నీరు కనిపిస్తున్న దృశ్యం(వృత్తంలో)


మట్టి నింపిన ప్రదేశ ంలోనే ప్రస్తుతం అపార్టుమెంట్లు పుట్టుకొచ్చిన వైనం (వృత్తంలో)


అధికారుల నిర్లక్ష్యంతో నీటిలోనే పుట్టుకొచ్చిన నిర్మాణాలు

### గతంలోనే జరిగిపోయాయి : ఎఇఇ పావని

పటేల్‌చెరువు ఎఫ్‌టిఎల్‌లో అక్రమ నిర్మాణాలపై నీటిపారుదలశాఖ శేరిలింగంపల్లి ఎఇఇ పావనిని వార్త ప్రతినిధి వివరణ కోరగా గతం లోనే అక్కడ నిర్మాణాలు వచ్చాయని తెలిపారు. ఇటీవల తనకు వాటిపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్నారు. ఈవిషయమై తాను చెరువును సందర్శించి అక్రమనిర్మాలని తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## జవహర్‌నగర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన

**-చెరువుల్లో అక్రమ నిర్మాణాలు, నాలాల పరిశీలన**



**హైదరాబాద్, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:**
హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం తమ సిబ్బందితో కలిసి జవహర్‌నగర్‌లో పర్యటించారు. మాజీ మేయర్ మేకల కావ్యకు చెందిన ఫామ్‌హౌజ్‌కు అనుమతులు లేవని గుర్తించారు. అలాగే అంబేడ్కర్‌నగర్‌లోని ఇంద్రాచెరువు, డంపింగ్ యార్డు సమీపంలోని నాలా ఆక్రమణకు గురైనట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. ఫామ్‌హౌజ్‌కు అనుమతులు జారీ చేసిన అధికారులపై ,చెరువు ఆక్రమణలపై అలసత్వం ప్రదర్శించిన అధికారుకారులపై కూడా చర్యలు తీసుకోన్నుట్లు కమిషనర్ రంగనాథ్ తెలిపారు. పేద వారిపై కాస్త జాలిచూపిస్తామేమోగానీ, ఆక్రమణలు చేసి కట్టిన బడాబాబుల, ఫామ్‌హౌజ్‌లను, నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేస్తామని రంగనాథ్ హెచ్చరించారు. అయితే పేదల పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వాన్ని మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని అలాంటివారిపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. కాగా హైడ్రా కమిషనర్ తనబృందంతో జవహహార్‌నగర్‌లో పర్యటించడంపై ..హైడ్రా నెక్స్ట్ టార్గెట్ అక్కడే అని జవహర్‌నగర్ ప్రజలు చర్చింకుంటున్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో పరిశుభ్రత లేకుంటే కఠిన చర్యలు

**-ఎస్సీ వసతి గృహాల్లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మిక తనిఖీ**

**-పరిశుభ్రత పాటించని ఇద్దరు వార్డెన్‌లు, ఏఎస్‌డబ్లూవోకు షోకాజ్ నోటీసులు**


హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి

**హైదరాబాద్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:**
ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలను పరిశుభ్రంగా ఉంచాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి అధికారులను హెచ్చరించారు. అమేరకు బుధవారం ముషీరాబాద్ మండలంలోని జమిస్థాన్‌పూర్, అడ్డగుట్ట ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహం పరిసరాలను పరిశీలించి స్టోర్‌గదిని తనిఖీ చేశారు. స్టోర్‌రూమ్‌లో వాడకుండా ఉన్న మెటీరియల్‌ను చూసి వేరే వసతిగృహానికి తరలించాలని ఆదేశించారు. పిల్లల విశ్రాంతి గదిని పరిశీలించి అక్కడ అదనంగా ఉన్నబెడ్స్, మ్యాట్రెస్‌లను తొలగించాలని సూచించారు. రిజిస్టర్లను, కిచెర్‌రూమ్ సందర్శించి పిల్లలకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన సన్నబియ్యంతో భోజనం పెడుతున్నారా లేదా అని వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. భారీవర్షాల కారణంగా వాతావరణంలో మార్పులు వచ్చి పిల్లలకు జ్వరాలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా వసతి గృహపరిసరాలు అపరిశుభ్రంగా ,నిర్వాహణ సరిగా లేనందున జమిస్తాన్‌పూర్ హాస్టల్ సంక్షేమ అధికారి భానుప్రియ , అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి శాంతి, ఏఎస్‌డబ్ల్యూవో గట్టుమల్లుకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈకార్యక్రమంలో ముషీరాబాద్ తహసీల్దార్ రాణా ప్రతాప్‌సింగ్, ఆర్ఐ సుభాష్, వార్డెన్ భానుప్రియ పాల్గొన్నారు.

## మంచి నీటి సరఫరాను మెరుగుపరచండి : ఎమ్మెల్యే శ్రీ గణేష్


అధికారులుతో ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ పరిధిలో మంచినీటి సరఫరాను మరింత పెంచాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ జల మండలి అధికారులను కోరారు. బుధవారం బోర్డు కార్యాలయంలో సిఇఓ మధుకర్ నాయక్ జలమండలి ఎండి అశోక్ రెడ్డి బోర్డు వాటర్ వర్క్స్ విభాగం అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి పరిధిలో నిర్వహిస్తున్న మంచినీటి సరఫరా తరహాలోనే కంటోన్మెంట్‌లోనూ అనుసరించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. మంచినీటి సమస్యతో నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వినతికి సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్‌రెడ్డి తక్షణం 1 ఎంజిడికి నీటి సరఫరాను పెంచుతామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీజీఎం రవీందర్ రెడ్డి, జలమండలి జీఎం వినోద్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సబితా ఇంద్రారెడ్డి చొరవతో నాలాల నిర్మాణం


సబితా ఇంద్రారెడ్డి ఫ్లెక్సీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ మమతా కృష్ణారెడ్డి, కాలనీలవాసులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ముందు చూపుతో వ్యవహరించి తమ కాలనీల్లో కోట్లాది రూపాయల వ్యయంతో ఎస్ఎన్‌డిపి నాలాలు నిర్మించడం వల్లే తమకు ముంపు సమస్య తప్పిందని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 22వ డివిజన్‌కు చెందిన పలు కాలనీల ప్రజలు హర్షం వ్యక్తం చేసి బుధవారం ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలు పడిన ప్రతి సారి డివిజన్‌లోని శివనారాయణపురం, సాయిప్రభు టౌన్‌షిప్, సాయిరాం కాలనీలు నీట మునిగి స్థానిక ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుండేది. అయితే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్ఎన్‌డిపి నాలాలు, బాక్స్ డ్రెయిన్లు నిర్మించడంతో ఆయా కాలనీలకు వరద ముప్పు, ముంపు సమస్యలు తీరాయి. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక కార్పొరేటర్ లిక్కి మమతా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు, ముఖ్యంగా మహిళలు సబితారెడ్డి ఫ్లెక్సీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కమిషనర్ సౌజన్యను కలిసిన బిఆర్ఎస్ నేతలు


కమిషనర్‌ను సౌజన్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న రంగరాయ ప్రసాద్

**నిజాంపేట్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కి నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డి.సౌజన్యని ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ రవికిరణ్ వాకాలపూడి, పార్టీ సెక్రటరీ సాంబశివరెడ్డి, సీనియర్ నాయకులు రవికాంత్, స్టాలిన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే మాధవరం,కార్పొరేటర్లు


సమస్యలపై మేడ్చల్ జిల్లా గౌతమ్ పొట్రోకి వినతి పత్రం అందిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే.

**బేగంపేట సెప్టెంబరు 4,ప్రభాతవార్త**
కూకట్‌పల్లి నియోజకవర్గం లోని వివిధ డివిజన్లకు సంబంధించిన కార్పోరేటర్లతో కల్సి వెళ్లిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయా డివిజన్లలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రో ని కల్సి పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.ఓల్డ్‌బోయిన్ పల్లి 119డివిజన్ పరిధిలో ప్రధానంగా (యూపీహెచ్‌సీ) అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ అస్మత్‌పేట ప్రస్తుతం ప్రయివేటు భవనంలో నిర్వహిస్తున్నారని, ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఒక కొత్త ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరారు.వీటితో పాటు అస్మత్‌పేట ప్రభుత్వ పాఠశాల,అంజయ్య నగర్ ప్రభుత్వ పాఠశాల,ఎల్బీనగర్ ప్రభుత్వ పాఠశాల, ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల మంచినీటి సదుపాయం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం వల్ల కొత్త భవనాలు నిర్మాణం చేయాలని వారు ఆ లిఖిత పూర్వక ఫిర్యాదులో కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం తో పాటు ఓల్డ్ బోయిన్‌పల్లి 119 కార్పోరేటర్ ముద్దం నర్సింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మరకత లక్ష్మీగణపతి సన్నిధిలో మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ లేఖ


శ్రీ లేఖకు జ్ఞాపికను అందిస్తున్న సత్య నారాయణ శాస్త్రి

**అల్వాల్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:**
అల్వాల్ కానాజీగూడలోని శ్రీ మరకత లక్ష్మీ గణపతి దేవస్థానాన్ని బుధవారం ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ లేఖ సందర్శించారు. ఆలయ వ్యవస్థాపకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆమెను ఘనంగా సత్కరించడం జరిగింది. మరకత ఆలయం విశిష్టతలను సేవా కార్యక్రమాలను విని స్వామి వారి దర్శనానికి వచ్చానని శ్రీ లేఖ తెలిపారు. కరోనా కాలం నుంచి నేటి వరకు ఆలయ అన్నదాన ట్రస్ట్ నిరంతరంగా పేదలకు అన్నదానం చేయడం మంచి పరిణామమని పేర్కొన్నారు.

# యాదవకుటుంబంపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### -యాదవ హక్కుల పోరాట సమితి డిమాండ్


బాధితులతో కలిసి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మేకల రాములు యాదవ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 4,ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిసునతన్న కొడంగల్ నియోజకవర్గంలో యాదవ కుటుంబంపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ఆకుటుంబానికి న్యాయం చేయాలని యాదవహక్కుల పోరాట సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు బసవమ్మతో కలిసి సంఘం జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మాట్లాడారు. నారాయణపేట్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల్ చింతల్‌దిన్నే గ్రామానికి చెందిన, బసవమ్మ, భీమప్ప యాదవ్‌ల పేరుపై కొంత స్థలం ఉండగా సదరు స్థలాన్ని ఆక్రమించేందుకు ఆదే గ్రామానికి చెందిన అవినిరెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, రాజిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డిలు ప్రయత్నించారని తెలిపారు. ఇదేమిటని ప్రశ్నించిన యాదవ కుటుంబంపై విచక్షణ రహితంగా దాడిచేశారని మండిపడ్డారు. దేశరక్షణ విభాగంలో పనిచేస్తున్న భీమప్ప కుమారుడు శ్రీనివాస్‌యాదవ్‌ను విచక్షణ రహితంగా దాడిచేయడంతో ప్రస్తుతం నగరంలోని ఓప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. సిఎం తమ సామాజిక వర్గానికి చెందినవాడేనని అంటూ తమను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈవిషయంపై సిఎం ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుండే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిసె శ్రీనివాస్‌యాదవ్, స్టేట్‌సెక్రటరీ వెంకటేష్‌యాదవ్, వీరేందర్‌యాదవ్, శ్రీశైలం యాదవ్, కిషన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే పదేళ్ళ జీవన ప్రమాణం తగ్గుతుంది : డాక్టర్ సేథి

**పంజగుట్ట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
మధుమేహంతో బాధపడుతున్న వ్యక్తులు ముఖ్యంగా టైప్1 మధుమేహం ఉన్నవారి జీవన ప్రమాణం పదేళ్ళ వరకు తగ్గిపోయే ప్రమాదం ఉందని ప్రముఖ మధుమేహ వ్యాధి వైద్య నిపుణులు బిపిని సేథి అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు...టైప్1 ఉన్నవారిలో ఇన్సులిన్ ఉత్పత్తి నిలిచిపోతుందని వివరించారు. దీనికి పరిష్కారంగా బయటనుంచి ఆక్సిజన్ రూపంలో శరీరానికి ఇన్సులిన్ అందించాల్సి ఉంటుందని తెలిపారు. రీసెర్చ్ సొసైటీ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటీస్ ఇన్ ఇండియా , సనోఫీ ఇండియాలిమిటెడ్‌లు సంయుక్తంగా సోషల్ ఇంపాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా దేశంలో 1400 మంది పిల్లలకు ఇన్సులిన్ ఉచితంగా అందిస్తుందని తెలిపారు. వ్యక్తి శరీరంలో నిర్ణీత ప్రమాణాల కంటే అధిక బరువు ఉండేవారిలో టైప్2 మధుమేహం వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. సనోఫీ ఇండియా సీనియర్ డైరక్టర్ అపర్ణా థామస్ మాట్లాడుతూ భారతదేశంలో టైప్ 1 డయాబెటీస్‌తో జీవిస్తున్న చాలామంది పిల్లలలో చాలా త్వరగా జీవన నాణ్యతను మెరుగుపరచిన మా సామాజిక కార్యక్రమం ప్రభావంతో ఎంతో స్ఫూర్తిని పొందడం జరిగిందన్నారు.టైప్1 డయాబెటీస్ దాని నిర్ధారణ, అవగాహన, కౌన్సిలింగ్ కోసం ఎంతో అవసరమైన ప్రామాణిక సంరక్షణను రూపొందించడానికి ప్రోగ్రామ్ తయారుచేయడం జరిగిందని వివరించారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియూ

**హైదరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** మట్టి లారీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటియూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం సీఐటియూ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో ఇండ్ల నిర్మాణం చేయాలంటే పాత ఇండ్లను కూలగొట్టి మట్టిని తరలించి, ఇంటి నిర్మాణం చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆ మట్టిని తరలించే క్రమంలో గతంలో డంపింగ్ యార్డ్ దగ్గర ఒక ట్రక్కుకు వంద రూపాయలు తీసుకునే జీహెచ్ఎంసీ ఇప్పుడు అది రాంకీ సంస్థకు అప్పగించిందని తెలిపారు. రాంకీ సంస్థ ఒక్క లారీ మట్టికి 350 రూపాయలు తీసుకునే వారని, ఇప్పుడు అది 409 రూపాయలకు పెంచటంతో మట్టి తీసే పనిని మానుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మట్టి లారీల డంపింగ్ యార్డ్ దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్న రాంకీ సంస్థ నుండి పర్యవేక్షణను జీహెచ్ఎంసీ తీసుకోవాలని కోరారు. డంపింగ్ యార్డ్ లను జీహెచ్ఎంసీ తీసుకుని వంద రూపాయలకే లారీ మట్టి తీసుకోవాలని, లేనిపక్షం భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ నగర నాయకులు ఎం.మహేందర్, ఎం.దశరథ్, జి.రాములు, ఎల్.సోమయ్య, నరసింహగౌడ్, బాలేమియా, విష్ణువర్ధన్, కే.ఎం.రాజు, నత్తి పాషా, వీరేశం పాల్గొన్నారు.

## ఉచిత వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సంపత్‌గౌడ్

**పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**
జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్ 1లోని పల్లె దవాఖానలో చిన్న పిల్లలకు మెదడువాపు వ్యాధి రాకుండా ముందస్తుగా ఇస్తున్న జెఈ వాక్సినేషన్ కార్యక్రమంలో ఎం.ఎన్.రెడ్డి కాలనీ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సూదుల సంపత్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ఈ జెఈ వ్యాక్సిన్ 9 నెలల వయసు నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు కిరణ్మయి, నర్స్, ఆశ వర్కర్ కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

## ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు : కౌన్సిలర్


వరద నీరు మళ్లింపును పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

**దుండిగల్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 26వ వార్డులోని కెవిఆర్‌వ్యాలీలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పర్యటించారు. ఈసందర్భంగా వరద నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించిన ఆయన జెసిబి సహాయంతో వరద నీరు దారి మళ్ళించి కాలనీవాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. క్రిష్ణ మాట్లాడుతూ ముంపు సమస్యలకు శాశ్వత ప్రతిపాదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు నాలాల పూడికతీత, రహదారులపై నిలిచిన నీటిని దారి మళ్ళించడం, గుంతలను పూడ్చివేయడం, విరిగి పడిన చెట్లను తొలగిస్తున్నామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమకు తెలియజేయాలని కాలనీవాసులను కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన నేతలను పరామర్శించిన తలసాని

**బేగంపేట సెప్టెంబరు 4,ప్రభాతవార్త**
సనత్‌నగర్ నియోజక వర్గానికి చెందిన అనారోగ్యానికి గురైన ఇరువురు నేతలను సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బుధవారం పరామర్శించారు.అఖిల బారత గోరక్షణ్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు గజాధర్ కు లారియా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఇటీవల చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు.విషయం తెల్సుకున్న సనత్‌నగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ రాంగోపాల్‌పేట డివిజన్ పాన్ బజార్‌లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెల్సుకున్నారు.ఎలాంటి ఆందోళణ పడకుండా ధైర్యంగా ఉండాలని,వైద్యుల సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గజాధర్‌కు వారి కుటుంబసభ్యులకు చెప్పారు.అదే విధంగా తెలంగాణా రాష్ట్ర జెమ్స్ అండ్ జ్యూయలరీ అసోసియేషన్ అధ్యక్షుడు జగదీష్ ప్రసాద్ వర్మకూడా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇటీవల ఇంటికి చేరుకున్న విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బేగంపేట డివిజన్ ప్రకాశంనగర్ లో ఉన్న వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెల్సుకున్నారు.త్వరగా కోలుకొని గతంలో మాదిరిగా పూర్తి ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట రాంగోపాల్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,నాయకులు టి.శ్రీహరి,కొనికె కిషోర్, ఆరిఫ్,ఆనంద్‌పాటిల్,మహేష్,అరుణ్‌భట్,వాసు,శివనారాయణ,సి.సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## గాంధీనగర్ డివిజన్ అభివృద్ధికి నిధుల విడుదల త్వరితగతిన పూర్తి

### -జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ అభివృద్ధి, నిధుల విడుదల విషయంలో జిహెచ్ఎంసి ఎప్పటికప్పుడు నిధుల విడుదలలో జాప్యం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఆమ్రపాలి కాట్రా అన్నారు. బుధవారం గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూరినత చేయడానికి అనుమతులు మంజూరుకు సహకరిస్తానన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డివిజన్‌లో సీసీ రోడ్లు, జవహర్ నగర్ కమ్యునిటీ హాల్, పార్థివాడ బస్తీ కమ్యునిటీ హాల్, రుక్కమ్మగల్లీ, శాంతియువజన సంఘం కమ్యూనిటీ హాల్‌లో జిమ్ పరికరాల ఏర్పాటు, జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్ రెండవ అంతస్తు నిర్మాణం, వి.వి.గిరినగర్ బైలెన్స్, దోభీగల్లీ, శాంతి యువజన సంఘం, ఎల్లయ్య బస్తీ ఫ్లోరింగ్ పనులకు సంబంధించి జారీ చేసిన లేఖ ప్రతులను కమిషనర్‌కు అందించారు. అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సమీక్షించి త్వరలోనే పనులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐపీఎస్ ఉమేష్ చంద్ర 25వ వర్ధంతి


ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఉన్నతాధికారులు

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**
ఐపీఎస్ ఉమేష్ చంద్ర 25వ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అదనపు డీజీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ మాజీ డీసీపీ దామోదర్ గౌతమ్ సవాంగ్, పశ్చిమ మండల డీసీపీ విజయ్ కుమార్, ఎస్సార్‌నగర్ ఏసీబీ వెంకటరమణ, ఎస్సార్ నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, ఉమేష్ చంద్ర తండ్రి వేణుగోపాలరావు, తల్లి నయనతార, ఎస్సార్ నగర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ సైదులు తదితరులు పాల్గొని ఉమేష్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## సకాలంలో మెరుగైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే తలసాని


లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సంజీవరెడ్డి నగర్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**
ఆరోగ్యపరమైన సమస్యలు వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయవద్దని, సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. బుధవారం వెస్ట్‌మారెడ్‌పల్లిలోని తన కార్యాలయంలో ముగ్గురికి 5.70లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్యం కోసం వెళితే వైద్య పరీక్షల అనంతరం అనేక రకాల ఆరోగ్య సమస్యలు గుర్తించబడతున్నాయని పేర్కొన్నారు. వైద్యం కోసం వేలాది, లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్యం చేయించుకోవడానికి వెణకాడొద్దని, సకాలంలో సరైన వైద్యం అందించి పూర్తి ఆరోగ్యంతో జీవించేలా చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం పొంది అనేకమంది మెరుగైన వైద్యం పొంది మంచి ఆరోగ్యవంతులుగా మారారని గర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, హరిసింగ్ జాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి : మేయర్ నీలాగోపాల్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

**నిజాంపేట్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త**
ఈ నెల 7వ తేదీన వినాయ చవితి సందర్భంగా కార్పొరేషన్ ఆయా డివిజన్‌ల పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించే నవరాత్రి వేడుకల్లో మట్టి గణపతులను ప్రతిష్ఠించి, పూజించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సూచించారు. బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ సౌజన్య, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయ మండపాల వద్ద భద్రత, డ్రైనేజీ వ్యవస్థ, వరద, మురుగు నీటి తరలింపు, విదునయత్ తీగలు, చెట్లు కొమ్మలు, పురాతన సముదాయాల పట్ల జాగ్రత్త, దోమల వలన కలుగు డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల అవగాహన, ఎప్పటికప్పుడు పోలీసుల పర్యవేక్షణ అదేవిధంగా వినాయ నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద క్రేన్ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రన, మళ్లింపు చర్యలు, భక్తుల సౌకర్యం కొరకు ప్రత్యేక హెల్ప్ డెస్క్, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్, చెరువులలో ఎప్పటికప్పుడు విగ్రహ వ్యర్థాల తొలగింపు చర్యలు వంటి అంశాలను తెలియజేస్తూ ఎన్ఎంసి అధికారులు, సిబ్బంది అనుసరించే విధి విధానాలను వివరించారు. ఎక్కడా కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని, అందుకు ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# వేదంకాలం నుంచి గురువులదే అగ్రస్థానం : ఆచార్య వై.రెడ్డి శ్యామల


గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని అధ్యాపకులను సత్కరిస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**
వేదకాలం నుంచి మాతాపితరుల తరువాత గురువులకు సమాజం పెద్దపీఠ వేసిందని,విద్యార్థులను అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు నడిపించేవృత్తి అధ్యాపక వృత్తియేనని తెలుగు విశ్వవిద్యాలయం పీఠాధిపతి ఆచార్య వై.రెడ్డి శ్యామల అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ,సరస్వతీ మాత చిత్రపటాలకు నివాళులు అర్పించారు .శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, జవహర్ నవోదయ,గురుకుల బాలుర, బాలికల కళాశాలలు, రాయదుర్గ్, కొత్తగూడ, శేరిలింగంపల్లి, మియాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను సంప్రదాయ పద్ధతిలో ఘనంగా సత్కరించారు. ప్రముఖ సామాజిక వేత్త,బిల్డర్ తూనిక రాఘవేంద్రరావు సహాయ,సహకారాలతో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయం పీఠాధిపతి ఆచార్య వై.రెడ్డి శ్యామల మాట్లాడుతూ.. సమాజంలో కుల,మత ప్రాంతాలకు అతీతంగా గౌరవించబడే వృత్తి కేవలం ఆధ్యాపక వృత్తి మాత్రమేనన్నారు. గురువు తను అర్జించిన విజ్ఞానాన్ని శిష్యులకు ధారపోసి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దే సృష్టి,స్థితి,లయల నిర్దేశకుడే గురువని ఆమె అభివర్ణించారు. రాష్ట్రపతి,రాజనీతి కోవిదుడు,అసాదారణ ప్రజ్ఞాశాలి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 5ను గురుపూజా మహోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. విద్యార్థులు గురువులు చెప్పిన విధంగా నడుచుకుని ఎల్లవేళలా గురువులను గౌరవించాలన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నప్రభ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వి. ఫణి కుమార్, అమ్మయ్య చౌదరి,వాణి సాంబశివరావు, జనార్ధన్, పాలం శ్రీను,నేమాని విశ్వశాంతి, జీ.వెంకటధర్మ సాగర్, విజయలక్ష్మీ,త్రివేణి, మమతా,సత్యవాణి, వరలక్ష్మీ,జీవీరావు, బాలన్న, ఎంఎస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్,వరద బాధితులను యుద్ధ ప్రాతిపదికన అదుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

**సైఫాబాద్, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:**
తెలుగు రాష్ట్రాలలో తుఫాన్ వరద బాధితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన అదుకోవాలని, ఈ తుఫాన్, వరదలను జాతీయ విపత్తులుగా గుర్తించాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రెండు వేల కోట్లు, ఎపికి 3 వేల కోట్లు తక్షణ సహాయం కింద కేంద్రం నిధులను విడుదల చేయాలని బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోరారు. ఈ వరదల్లో మృతి చెందిన వారి ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గాయపడిన వారికి ఐదు లక్షలు, సర్వసం కోల్పోయినవారికి మౌలిక సదుపాయాల కల్పనకు పది లక్షలు, వ్యవసాయ కూలీలకు రెండు లక్షలు, రైతుల పంటలకు రెండు లక్షలు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ళు కూలీపోయిన వారికి కొత్తగా గృహనిర్మాణం చేపట్టాలని, వరద బాధితులకు అన్ని రకాల పన్నులు రద్దు చేయాలని, అలాగే విద్యార్థుల ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలని, నెల రోజులకు సరిపడ నిత్యావసర వస్తువులను పంపిణి చేయాలని కోరారు. చెరువులు, కుంటలు, కాల్వలు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్లనే వరద నీరు నివాసాలను ముంచెత్తాయని, సహజ ప్రకృతికి విరుద్ధంగా తప్పిదాల చేయడం వల్లనే తుఫాన్, వరదలు వచ్చి ప్రాణ, ఆస్తి నష్టం జరిగిందని, దీనిని కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ విపత్తుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ నాయకులు సిలివేరి వసంతరావు, బీరం సతీష్‌కుమార్, గొలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్యలపై జీహెచ్ఎంసి కమిషనర్‌కు వినతి


జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి వినతిపత్రాన్ని సమర్పించిన జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**
శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని ఆయా డివిజన్ల పరిధిలోని నెలకున్న బస్తీలోని ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి. జగదీశ్వర్‌గౌడ్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు నాయకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సమస్యలు, పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర కమిషనర్‌ను కలిసిన జగదీశ్వర్ గౌడ్ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిపై సమగ్రంగా జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వివరించటం జరిగిందన్నారు. గతకొన్నేళ్లుగా ప్రజానికం ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తమవంతు కృషిచేస్తామన్నారు.

## బడంగ్‌పేట్ డిగ్రీ కాలేజీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:**
ప్రైవేటుకాలేజీలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. బడంగ్‌పేట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేడుకలను ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ చేయకుండా విద్యార్థులందరూ కలిసి మెలసి ఉండాలని సూచించారు. త్వరలో ప్రభుత్వ కాలేజీని ప్రత్యేక భవనంలోకి మార్చడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. సిహెచ్ ప్రసాద్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ మల్లేశం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.


**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
టెండర్ ప్రకటన నం: 10/EE5/SRNR/GHMC/2024-25, తేది : 03.09.2024, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫాంపై "ALO & రోగ క్రిమి సంహారానికి స్ప్రేయింగ్ కొరకు లేబర్ నియామకం" పని సంఖ్య (1) ప్రకటితం. వివరాలను https://tender.telangana.gov.in/login.html లాగింగ్ అయి చూడవచ్చు. తేదీల వివరాలు ఈ క్రింది విధంగా. ఒక పని మాత్రమే. ప్రారంభ తేదీ: 04.09.2024 మ.3.00గం.వద్ద. డౌన్‌లోడ్ ముగింపు తేది: 09.09.2024 మ.3.00గం. వద్ద. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ, సమయం:09.09.2024 మ.3.00గం. వద్ద, ప్రైస్ బిడ్ తెరవుట: 09.09.2024 మ.3.01 గం. వద్ద. సంబంధిత అధికారి చిరునామా: శ్రీ కె.శ్రీనివాస్, EE, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC, హైదరాబాద్. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in/login.html వద్ద చూడవచ్చును.
DIPR.No.3700-PP/CL/Advt/1/2024-25 తేదీ: 04.09.2024 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC.

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
క.సం.1. నిట్ నం.23/SE(M)SBZ/GHMC/2024-25, తేది: 04.09.2024. పని యొక్క పరిధి : (1) GHMC లో ప్రతిపాదిత ప్రాజెక్ట్‌ల కోసం RFP డాక్యుమెంట్ల తయారీ కోసం కన్సల్టెన్సీల ఎంప్యానెల్‌మెంట్, మరియు (2) GHMC లో సుందరీకరణ పనుల కోసం డిజైన్ల తయారీకి డిజైనర్లు/ఆర్కిటెక్ట్‌ల ఎంప్యానెల్‌మెంట్ కోసం RFP లు. బిడ్ స్వీకరణకు ప్రారంభ తేది చివరి తేది మరియు సమయం : వెబ్‌సైట్ నుండి RFP డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. (తేదీ, సమయం) : 05.09.2024 సా.4.00గం. GHMC సికింద్రాబాద్ జోన్, సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ప్రీ బిడ్ సమావేశం : 09.09.2024 మ.3.00గం. బిడ్ దాఖలు చివరి తేది : 11.09.2024 మ.1.00గం. అధికారి పేరు చిరునామా ఫోన్ నెం: సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్ నెం: 9989930374. తదుపరి వివరాలను ఈ కార్యాలయం యొక్క టెండరు నోటీసు బోర్డు http://www.ghmc.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.3749-PP/CL/Advt/1/2024-25 తేదీ: 04.09.2024 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, సికింద్రాబాద్ జోన్, GHMC.

**తెలంగాణ ప్రభుత్వం**
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
క్ర.సం. 1. నిట్ నెం.: 'ఇ' నోటీస్ నిట్ నెం: 07/CTO/GHMC/2024-25, తేది:04.09.2024
పనిపేరు: GHMC లో రోడ్లకు అనువైన స్వీపింగ్ మిషన్ల సరఫరా, ఆపరేషన్స్ మరియు నిర్వహణ కోసం ఆసక్తి వ్యక్తీకరణ (EOI). బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం : ప్రారంభ తేది సమయం : 05.09.2024 మ.2.00గం. తర్వాత, ముగింపు తేది, సమయం : 20.09.2024 మ.2.00గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం: చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం, 4వ అంతస్తు, GHMC హెడ్ ఆఫీస్, ట్యాంక్ బండ్, హైదరాబాద్ సంప్రదించవలసిన నెం: 9704456422. సంబంధిత అధికారి చిరునామా: చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, GHMC, మొబైల్ నెం: 9704456422. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.
DIPR.No.3762-PP/CL/Advt/1/2024-25 తేదీ: 04.09.2024

**IN THE COURT OF HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT :: KUSHAIGUDA**
**O.S. No. 873 OF 2024**
**BETWEEN:**
1. Sarabudla Damodher Reddy S/o Late Venkat Reddy, Aged about: 68 years, Occ: Retd. Employee,
2. Sandeep Reddy Sarabudla S/o S. Damodher Reddy, Aged about: 40 years, Occ: Software Employee,
3. Sarabudla Sahithi D/o S. Damodher Reddy, Aged about: 36 years, Occ: Housewife,
All R/o H.No.LIG-B-437, Dr. A.S. Rao Nagar, ECIL Post, Hyderabad - 062.
...Plaintiffs
AND
1. The Tahsildar, Kapra Mandal, Medchal-Malkajgiri District.
2. All concerned
...Defendants
To
All Concerned
...Defendant No.2
Please take notice that the above suit is filed by the plaintiffs to declare them as legal heirs of **Late S Aruna** and the same is posted on **20-09-2024**, if any person/s having any objections / claims kindly appear either in person or through an advocate in the above said court at **10-30 A.M.** on the above said date, as otherwise the matter will be decided accordingly.
// By Order of Court //
Sd/- T. NARSIMHA REDDY
P. PRANAY REDDY
ADVOCATES
H.No.42-593/3, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040.



చెంచల్ గూడమార్కాజి అంజుమన్ ఇ మెహదవియా కమిటీ అధ్యక్షుడిగా విజయం సాధించిన మునావర్ ఖాన్ ను అభినందిస్తూన మాజీ మంత్రి, ఎంఎల్‌సి మహముద్ అలి, చిత్రంలో లయక్ అలి తదితరులు – (మలక్‌పేట, ప్రభాతవార్త)

## సమస్యల పరిష్కారానికి కృషి : రాజిరెడ్డి

**సైదాబాద్, సెప్టెంబరు 4 (ప్రభాత వార్త) :**



చంపాపేట డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ కుమ్మరి బస్తీలో గత నెల రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదన్న సమాచారం తెలుసుకున్న రాజిరెడ్డి బుధవారం సంబంధిత సిబ్బందిని పిలిపించి సమస్యను పరిష్కరింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన డివిజన్ పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సహకారంతో పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ లక్ష్మయ్య, పురుషోత్తం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ లచ్చిరెడ్డి



**వనస్థలిపురం, సెప్టెంబరు 4 (ప్రభాత వార్త) :**

బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లోని శాతవాహన నగర్ కాలనీలో ప్రారంభమైన సి.సి.రోడ్డు నిర్మాణపు పనులను బి.ఎన్. రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బుధవారం ఏ.ఈ. నరేంద్ర తేజ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలన్నారు. పనులు త్వరలో పూర్తి చేసి కాలనీ వాసులు కు అందుబాటులో కి తేవలన్నారు. రోడ్డు లెవెల్‌ను గమనిస్తూ నిర్మాణం చేపట్టాలన్నారు.కాలనీ వాసులు ఎల్లవేళల అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నందిరాజు లక్ష్మి నారాయణ,సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు,వరుణ్ సాయి, కృష్ణ, పాపారావు, నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ మాస్టర్స్ డబుల్ ప్రైజ్ మనీ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ 20 24

**- ప్రధాన కార్యదర్శి కారేడ్ల శ్రీనివాసరావు**

**మలక్‌పేట, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

రంగారెడ్డి జిల్లా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ సహకారంతో తెలంగాణ ఓపెన్ మాస్టర్స్ డబుల్ ప్రైజ్ మనీ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ 20 24 ను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కారేడ్ల శ్రీనివాసరావు తెలిపారు. దిల్ షుక్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కొత్తపేటలోని స్పీడ్ బ్యాట్మెంటన్ అకాడమీలో పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈనెల 19, 20వ తేదీలలో 55 ప్లస్, 60 ప్లస్, 70 ప్లస్ వయస్సు విభాగాలలో, 21 22వ తేదీలలో 35 ప్లస్ ,45 ప్లస్, 50 ప్లస్ వయస్సు విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 17వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో https://btronline.inలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. మెన్స్ డబుల్, మిక్స్ డబుల్ పోటీలలో పాల్గొనదల్చినవారు రూ. 1200 ల ఎంట్రీ ఫీజును చెల్లించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 7788993006, 9848015443లలో సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ల వితరణ



**హయత్ నగర్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ చామ సంపూర్ణా విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. జాతీయ సేవా పథకంలో భాగంగా కంట్లూరు లోని పల్లవి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో తట్టి అన్నారం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రెండు కంప్యూటర్లతో పాటు నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్లు అందించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా హాజరైన వారు మాట్లాడుతూ... విద్యార్థులు చిన్న తనం నుండి ప్రణాళిక బద్ధంగా చదివి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి చే యుతను అందించడానికి తమ కళాశాల ఎల్లవేళలా ముందుంటుందని కళాశాల ప్రిన్సిపల్ ఎం.బి.రాజు అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఒక విద్యార్థి- 9ఒక మొక్క కార్యాక్రమంలో భాగంగా విధ్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. నాటిన మొక్కల సంరక్షణ భాధ్యతను పాఠశాల విద్యార్థులు చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు సైదులు, శ్రీనివాస్, ప్రకాష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యులు కొండల్ రావు పాల్గొన్నారు.

# నిన్న కూల్చివేతలు.. నేడు తిరిగి నిర్మాణాలు





**ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారుల ద్వంద వైఖరి**

**ఉప్పల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

ఉప్పల్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల కూల్చివేతలు మొక్కుబడిగా సాగుతున్నాయి. అధికారులు పేదల నిర్మాణాలు నిర్దాక్షిణ్యంగా కూల్చి వేస్తూ బడా బాబులకు మాత్రం వత్తాసు పలుకుతున్నారు. ఇదే క్రమంలో ఉప్పల్ భగాయత్, రామంతపూర్ తదితర ప్రాంతాల్లో కొద్దిరోజుల క్రితం మున్సిపల్ అధికారులు బడా షెడ్లు హెూటల్ , షాపింగ్ నిర్మాణాలను కూల్చివేతలు చేపట్టారు. అయితే కూల్చివేతల్లో అధికారులు పక్షపాత ధోరణి వహిస్తున్నారు. రాజకీయ పార్టీ నేతలు, బడాబాబులు చేపట్టిన నిర్మాణాలను వదిలివేసి నిరుపేదలు అమాయకులు నిర్మించిన కట్టడాలను నెలమట్టం చేస్తున్నారు. రామంతపూర్ భగాయత్ బైపాస్ రోడ్ లో మంగళవారం అనధికారికంగా వేసిన భారీ షాపింగ్ షెడ్డును డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు ఏసిపి వెంకటరమణ, టిపిఎస్ సురేష్ ఇతర సిబ్బంది వెళ్లి అక్కడ కూల్చివేశారు. అయితే ఒకేరోజు వ్యవధిలోని తిరిగి అదే షెడ్డును నిర్మాణం చేస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఉప్పల్ భగాయత్ పరిధిలో కూడా ఇదేవిధంగా వేసిన షెడ్లు వ్యవహారంలో అధికారులు ద్వంద వైఖరి అవలంబించినట్లు విమర్శలు ఉన్నాయి. భగయత్ పరిధిలో ఇంకా అనధికారికంగా అనేక షెడ్లు హెూటల్స్ వ్యాపారాలు జరుగుతున్న అధికారులు వాటిపై పైసా ఫీజు వసూలు చేయడం లేదు. నామమాత్రంగా కొందరి మంచి మాత్రమే తక్కువ మొత్తం పన్నులు వసూలు చేసి మిగతా వారిని వదిలివేసినట్లు ఫిర్యాదులు ఉన్నాయి.అక్రమ షెడ్ల వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షల రూపాయలు దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల అవినీతిపై పలు ఫిర్యాదులు వస్తున్నా నీపై విచారణ చేయడం లేదు ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నాచారం డివిజన్ వర్షపు నీటి ముంపు ప్రాంతాల్లో డీసెల్టెంగ్ పనులు



**నాచారం, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

వరుసగా కురిసిన భారీ వర్షానికి నాచారంలోని సాయి నగర్ కాలనీలో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయింది. స్థానికులతో విషయం తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేకర్ సమస్య ఉన్న ప్రాంతానికి చేరుకున్నారు. వర్షపు నీరు చాలా సమయం వరకు అలాగే ఉండడంతో కార్పొరేటర్ అప్పటికప్పుడు మాన్ సూమ్ టీంను అలెర్ట్ చేయడంతో సమస్య పరిష్కరించడం జరిగింది. వాస్తవానికి సాయి నగర్ నుండి రైతు బజార్ వరకు ఒక పెద్ద ఒకటిన్నర అడుగుల పైప్ లైన్ వేయడం జరిగింది అయినా కూడా నీళ్లు ఎందుకు నిలుచున్నాయని ఈరోజు కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ అధికారులను తీసుకొని సాయినగర్ లో పర్యటించడం చేయడం జరిగింది. డీసిల్టింగ్ పనులు సరిగ్గా చేయకపోవడం వల్ల ఈ సమస్య నెలకొన్నదని తెలుసుకొని అప్పటికప్పుడు మాన్ సూన్ సిబ్బంది ఎయిర్ టెక్ మిషిన్ సహాయంతో మ్యాన్ హెూల్లలో నిలిచి ఉన్న పూడిక తొలగింపు పనులను చేపట్టడం జరిగింది. అలాగే సాయి నగర్ లో మిగిలిన భూగర్భ డ్రైనేజీ పనులు కూడా వినాయక చవితి అయిపోగానే ప్రారంభిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప, ఇన్చార్జి అసిస్టెంట్ ఇంజనీర్ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్, బారాస గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేకర్, కాలనీవాసులు రావుఫ్, మధు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ పేరుతో ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**



**తార్నాక, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

కోల్లుర్ డబల్ బెడ్ రూమ్ పేరుతో ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి సూచించారు. కొల్లూర్ ప్రాంతంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో కొందరు మోసగాళ్లు ఫోన్ కాల్స్ చేస్తున్నారని సమాచారం అందిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు మరియు లబ్ధిదారులు ఈ విధమైన ఫోన్ కాల్స్‌కు బలవ్వకూడదని, ఎలాంటి అనుమానాస్పద సమాచారాన్ని నమ్మరాదని ఆమె హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సంబంధిత అన్ని విషయాలను అధికారిక వేదికల ద్వారా మాత్రమే తెలుసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇలాంటి మోసపూరిత చర్యల గురించి తెలియ జేయాలని విజ్ఞప్తి చేశారు.



తహసీల్దార్‌ను సత్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్‌కు సత్కారం

**హయత్‌నగర్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్ రెడ్డిని పెద్ద అంబర్‌పేట కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, గంట లక్ష్మరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## బండ చెరువును సందర్శించిన కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి

**నేరెడ్ మెట్, సెప్టెంబర్ 04 (ప్రభాతవార్త) :**

గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజలక్ష్మి అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బండ చెరువును ఆమె సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బండ చెరువులో సుమారు 2000 విగ్రహాల వరకు నిమజ్జనం అవుతాయన్నారు. నిమజ్జనం చేయడానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆమె సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ లక్ష్మణ్ సత్యలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు



## మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి : ఎమ్మెల్యే బలాల



**మలక్‌పేట, సెప్టెంబర్ 4 ( ప్రభాతవార్త) :**

మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని మలక్ పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చావుని డివిజన్లోని గుడ్డి బౌలి కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళలకు ఎమ్మెల్యే బలాల స్థానిక డివిజన్ కార్పొరేటర్ సలాం షాహిద్ తో కలిసి కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో రాణించాలన్నారు.

## బంగారు మైసమ్మను దర్శించుకున్న ఉప్పల



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

నాగోల్ డివిజన్ నువ్వులబండ లోని బంగారు మైసమ్మ తల్లిని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, అనసూయ, లక్ష్మణ్, జగదీశ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టండి : ఎం రజిత రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పల్ సర్కిల్ పరిధిలో రోడ్లు పూర్తిగా పాడైపోయాయని, రోడ్డు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉప్పల్ వరంగల్ జాతీయ రహదారిపై చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనుల కారణంగా కురుస్తున్న వర్షాలతో బాగా గుంతలు పడ్డాయన్నారు. జాతీయ రహదారితో పాటు కాలనీలలో దెబ్బ తిన్న రోడ్లను సైతం తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని కమిషనర్ ను కోరారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా రోడ్ల పనులు వెంటనే చేపట్టాలని ఆమె కోరారు. దీనిపై గ్రేటర్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు మారుమూల గ్రామాలకు విస్తరింపజేస్తం

**అధ్యక్షురాలు రమాదేవి..**




**కుషాయిగూడ, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ మారుమూల గ్రామాలకు విస్తరింప చేస్తామని భాగ్యనగర్ గ్రీన్ సిటీ లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు లయన్ జవ్వాజి రమాదేవి పేర్కొన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ, లైవ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ లెన్త్ క్లబ్ ఆఫ్ తిరుమల నగర్, లయన్ కంటి ఆసుపత్రి, సన్ సీడ్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎస్బి కాలనీ మీర్పేట్ తిరుమల నగర్ లో 320 సి డిస్టిక్ గవర్నర్ కృష్ణ ప్రసాద్, వాయిస్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఇన్నా రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి లో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నూత నంగా ఎన్నికైన భాగ్యనగర్ వేణు శెట్టి అధ్యక్షురాలు లైన్ రమాదేవి మాట్లాడుతూ గ్రామీణ మారుమూల ప్రాంతాలలో నిరుపేదలైన వారికి వైద్య సేవలు అందించడానికి తాము ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ మండా సురేష్ లయన్ శేఖర్ రెడ్డి, లయన్ మురళీకృష్ణ, లయన్ మురళి చారి లయన్ సభ్యులు పాల్గొన్నారు. సుమారు 300 మందికి పరీక్షలు నిర్వహించారు.

## సిఫిల్ కాలనీలో జలమయమైన ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) :**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైన ప్రాంతాలలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు సిపిఎల్ కాలనీలో కాలనీలో పర్యటించి క్లీనింగ్ చేయించడం జరిగింది సిపిఎల్ కాలనీలో రోడ్ల సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ కోరారు అతి త్వరలో కాలనీలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు భారీ వర్షాలకు దెబ్బతిన్న పాత ఇళ్ళను తొలగించాలని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో డిడి లౌక్య జై శ్రీకాంత్ జలమండల్ మేనేజర్ నవీన్ కుమార్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రజనీకాంత్ బాబు కిషోర్ కాలనీవాసులు సోమయ్య సుదర్శన్ రూపు చందర్ సీఎం రావు సుర ప్రకాష్ ప్రభాకర్ గౌడ్ హరిప్రసాద్ శశిధర్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.